# పెండింగ్ పనులు సత్వరం పూర్తి చేయాలి

**- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** డబల్‌బెడ్ రూమ్ నిర్మాణంలోని పెండింగ్ లో ఉన్న నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ, సెప్టిక్ ట్యాంక్ , పరిసరాల సుందరీ కరణ వంటి మౌలిక వసతులు సత్వరం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల సదుపాయాలతో సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రిసిటీ డిఇ లక్ష్మీనాయక్, పంచాయతీరాజ్ ఈ.ఈ దామోదర్ రావు, పంచాయత్ రాజ్ డి.ఈ. లక్ష్మన్న, ఇరిగేషన్ ఈఈ గ్రిడ్ శ్రీధర్ రెడ్డి, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

ఆదివారం 6 అక్టోబరు 2024 పేజీలు 8


# అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- 118 పిలో అధికారుల హస్తం...?
- నలుగురు అధికారుల కమిటీ అదే తేల్చిందదే...!
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి...
- చెరువు నాలాను పూడ్చి దిశను కూడా మార్చారని విమర్శ





**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ సర్వే నెంబర్ 118/పిలో అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందేనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. 1.67 లక్షల టన్నుల మట్టిని అక్రమంగా తెచ్చిపోసారని, చెరువు నాలాను పూడ్చి దిశను కూడా మార్చేసారని పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు పత్రిక ప్రకటనలో ఆయన పేరుకొంటూ.. ప్రభుత్వ స్మశానాన్ని ధ్వంసం చేసారని, ఈ విషయాన్ని నలుగురు అధికారుల కమిటీ నివేదిక వెల్లడి చేసిందని అన్నారు. అక్రమ అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఎన్‌ఓసీ రద్దు చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేంద్రంలోని సర్వే నెంబర్ 118/పి లో అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనని, ఆ భూమిలో ఉన్న చెరువు కాల్వను పూడ్చి వేసి దాన్ని దారి మళ్లించడం, ఆ ప్రాంతంలో ఉన్న స్మశానాన్ని ధ్వంసం చేయడం నిజమేనని ఈ విషయంగా విచారణ చేసిన నలుగురు అధికారుల కమిటీ తేల్చిందని పేర్కొన్నారు. బాలానగర్ లోని సర్వే నెంబర్ 118/పి లో ఉన్న భూమిలో శ్రీ వారాహి ఇన్ ఫ్రా అండ్ డెవలపర్స్ సంస్థ భారీ ఎత్తున మట్టిని బయటి ప్రాంతాల నుంచి తరలించి అక్కడున్న చెరువు కాల్వను పూడ్చి వేయడంతో పాటుగా, స్మశానాన్ని కూడా ధ్వంసం చేసిదంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ నలుగురు అధికారులతో ఒక విచారణ (ఫోర్ మెన్) కమిటీని నియమించింది. ఈ కమిటీలో మహబూబ్ నగర్ ఆర్డీఓ ఇ.నవీన్, ఇరిగేషన్ ఇఇ సీహెచ్ ఉదయ్ శంకర్, సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి ఎస్.కృష్ణారావు, డిడి మైన్స్ కే.నరసింహారెడ్డి తదితర అధికారులు ఉన్నారు. ఈ నలుగురు అధికారుల కమిటీ ఈ వ్యవహారాన్ని నిగ్గు తేల్చడానికి మండల అధికారులతో కలిసి గత మే నెలలో బాలానగర్ సర్వే నెంబర్ 118/పి ని సందర్శించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించింది. అలాగే ఈ సర్వే నెంబర్ కు ఆనుకొని ఉన్న ఇతర సర్వే నెంబర్లకు చెందిన రైతులు, గ్రామస్తులను కూడా విచారించి వారి వాంగ్మూలాలను కూడా సేకరించింది. అధికారుల కమిటీ తన పరిశీలనలో తేలిన విషయాలను బట్టి అనిరుధ్ రెడ్డి సర్వే నెంబర్ 118/పి గురించి చేసిన ఆరోపణలు వాస్తవమేనని తేల్చింది. ఇటీవలే ఈ నలుగురు అధికారుల కమిటీ తన విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి సమర్పించిందని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కమిటీ సమర్పించిన విచారణ నివేదిక ప్రకారంగా సర్వే నెంబర్ 118/పి లో బయటి ప్రాంతాల నుంచి భారీ ఎత్తున మట్టిని తీసుకొచ్చి పోసారని స్పష్టమైయిందని చెప్పారు. ఏకంగా 1 లక్షా 67 వేల 396 మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా బయటి ప్రాంతాల నుంచి అక్కడికి తీసుకొచ్చి పోసారని అధికారుల నివేదికలో తేల్చారని చెప్పారు. అలాగే అక్కడున్న ఇతర పట్టాదారులను అధికారుల కమిటీ విచారించినప్పుడు బాలానగర్ పెద్ద చెరువుకు వెళ్లే కాలువను మట్టితో పూడ్చివేసి దాని దిశను మార్చేసారని దీని ఫలితంగా నాలాలో ప్రవాహానికి అంతరాయం ఏర్పడి చుట్టుపక్కల ఉన్న పొలాలను జలమయం చేస్తూ పంటలను నాశనం చేసి రైతులకు నష్టం కలిగిస్తోందని అధికారుల విచారణలో తేలిందని తెలిపారు.అలాగే 2.20 ఎకరాల విస్తీర్ణంలో అక్కడ ఒక స్మశానం ఉండగా దాన్ని కూడా వారాహి సంస్థ ధ్వంసం చేసిందని అధికారుల కమిటీ విచారణ నివేదికలో తేలిందన్నారు. వారాహి సంస్థ గురించి తాను గతంలో చేసిన ఆరోపణలన్నీ వాస్తవాలని ఈ నలుగురు అధికారుల కమిటీ తేల్చిందని అనిరుధ్ రెడ్డి వివరించారు.

**●అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి:** అయితే ఈ వ్యవహారంలో తప్పు చేసిన అధికారులు అందరిపై కూడా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. సర్వే నెంబర్ 118/పి మధ్యలో కాలువ పోతుందనే విషయం తెలిసి కూడా ముడా అధికారులు దీనికి పర్మిషన్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారుల నుంచి దీనికి ఎన్‌ఓసీ ఎలా వచ్చిందని నిలదీసారు.


మిగతా 2లో


# చంద్ర గంట దేవిగా జోగులాంబ అమ్మవారు



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి మూడవరోజు చంద్ర గంట దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది. జోగులాంబ దేవి వారి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ తీవ్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అధికారులు తగులాంబ దేవి నవరాత్రి ఉత్సవాలు దృష్టిలో పెట్టుకుని ఆలయాలలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చండీహోమాలో నిర్వహించారు. జోగులాంబ దేవి అమ్మవారి రథోత్సవంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్, ఆలయ ఈవో సురేందర్ కుమార్, పాల్గొన్నారు. జోగులాంబ దేవి అమ్మవారు చంద్రగుంట దేవిగా భక్తులకు దర్శనంతో భక్తులు అమ్మవారి పూజల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దళిత బడుగు బలహీన వర్గాల పక్షపాతి మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి**

**- కలెక్టరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు.. నివాళి**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఐ .డి. ఓ.సి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి వెంకటస్వామి చిత్ర పటానికి పూల మాలతో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమనీ అన్నారు. జయంతి వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అక్టోబర్ 31 నుండి నవంబర్ 18 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై శనివారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 31 న ప్రారంభమవుతాయని, బ్రహ్మోత్సవాలలో భాగంగా నవంబర్ 2 న స్వామివారి కల్యాణోత్సవం, నవంబర్ 6న అమ్మాపురం గ్రామం నందు శ్రీ కురుమూర్తి స్వామి వారి స్వర్ణ ఆభరణాలకు పూజా కార్యక్రమం,స్వామి వారికి స్వర్ణాభరాణం లతో అలంకారోత్సవం, నవంబర్ 8 న ఉద్దాల ఉత్సవం ఉంటాయని కలెక్టర్ తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు వివిధ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో సమ్మక్క సారలమ్మ జాతర తర్వాత శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని,ఆయా శాఖల అధికారులు సమన్వయంతో జాతర ను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.నవంబర్ 6 న అలంకార ఉత్సవం,నవంబర్ 8 న ఉద్దాల ఉత్సవం ప్రధాన ఘట్టాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ రాములు, డిఆర్‌ఓ కెవివి రవికుమార్ ,దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస్ రాజు, కురుమూర్తి స్వామి దేవాలయం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈవో మదన్ రెడ్డి, జిల్లా అధికారులు, చిన్నచింతకుంట మండలం అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## డిస్టిక్ కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ న్యాయశాఖ ఉద్యోగుల సంగం ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా శాఖ డిస్టిక్ కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు సీనియర్ సివిల్ జడ్జ్ జి సబితా మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి మౌనిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి మరియు ఉద్యోగుల సంఘం నాయకులు కేశవరెడ్డి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ పర్వత రెడ్డి సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు న్యాయశాఖ ఉద్యోగులందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని విజయవంతం చేశారు.

## కొనసాగుతున్న బతుకమ్మ సంబరాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో శనివారం మూడో రోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థలో విద్యాసంస్థ కరస్పాండెంట్ విరాజ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తీరక్క పూలతో బతుకమ్మను తయారుచేసి ఆట ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విరాజ మహేందర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ ఎం ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామాలలో శనివారం మూడో రోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. మండల పరిధిలో రామ్ రెడ్డి పల్లి లో దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లిఆధ్వర్యంలో మహిళలు తీరక్క పూలతో బతుకమ్మను తయారుచేసి ఆట ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దుర్గ మాత కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దమ్మ అశోక - అంబేడ్కర్ దమ్మ యాత్ర



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రం నుంచి నాగపూర్ వరకు దమ్మ అశోక – అంబేద్కర్ దమ్మ యాత్ర కొనసాగుతుందని ఆ సంస్థ ప్రతినిధులు బాల పీరు,ఆది లక్ష్మయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రానికి చేరుకొని అరుంధతి భవనంలో బస చేశాక శనివారం ఉదయం మహబూబ్నగర్ నుంచి నాగార్జునసాగర్ వద్దా బుద్ధ వనం చూసి హైదరాబాద్ వెళుతుందన్నారు. ఆ తర్వాత వికారాబాద్ గుండా నాగపూర్ అక్టోబర్ 11వ తేదిన చేరుకుంటుందని వారు తెలిపారు. ఇద్దరూ పూజ్య బంతేలు, ఒకరు శ్రమణేరులు, ఇద్దరు ఉపాసకులు ఈ దమ్మయాత్రలో పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు, మహామాయబుద్ద విహార్ కార్యవర్గం సభ్యులు, బుద్దదమ్మసమాజం కార్యవర్గం సభ్యులు, అంబేద్కర్ జాతర సభ్యులు పాల్గొన్నారని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలి : జెడ్పి సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా ప్రభుత్వ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీఓ లతో నిర్వహించిన ప్రత్యేక సమావే శంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు ప్రత్యేకంగా రాయితీ గ్యాస్ సిలిండర్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి రాయితీ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గృహజ్యోతి పథకం కింద చేపట్టిన కరెంట్ జీరో బిల్లును సైతం ప్రతి ఒక్క వినియోగదారునికి ఉపయోగపడేలా మండలస్థాయిలోని ఎంపీడీవోలందరు దృష్టారించి లబ్ధిదారులకు రాయితీ అద్దెల చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంచాయతీరాజ్, జిల్లా పరిషత్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని ఈఈ మల్లయ్య, డిఈ బండారి శ్రీనివాస్ లను ఆదేశించారు. ఎమ్మెల్యే పలు అంశాలపై అధికారులతో అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ వర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024- 25 సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మహబూబ్నగర్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్ మరియు ఓపెన్ ఇంటర్, రెండవ సంవత్సరము ఐటిఐ డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు ఈనెల అక్టోబర్15 వ తేదీ లోపు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. సంబంధిత సర్టిఫికెట్లతో స్టడీ సెంటర్ ను సంప్రదించగలరని కోరారు అదేవిధంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజును ఈనెల అక్టోబర్ 15 లోగా ఆన్లైన్లో చెల్లించాలన్నారు. వివరాల కోసం 7382929 757. సంప్రదించగలరని కోరుతున్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జి వెంకటస్వామి



**పాలమూరు మేజర్‌న్యూస్:** తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసి నజి మాజీ కేంద్ర మంత్రివర్యులు జి వెంకటస్వామి బడుగుల ఆశాజ్యోతి గా గుర్తింపు తెచ్చుకున్నారని విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు కొనియాడారు. జి వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదురుగా మహానుభా వుడు జి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మార్గంలో అందరూ నడవాలని ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో డిఇటి చంద్రమౌళి, ఎస్ ఏ ఓ బీచుపల్లి,శివ గణేష్ రావు, గంగాధర్, మహిళా ఉద్యోగులు,ఉద్యోగులు యూనియన్ నాయకులు,అసోసియేషన్ నాయకులు పాలుగోన్నారు.

## ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

### - జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పివి శ్రవణ్ కుమార్

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని షెడ్యూల్‌కులానికి చెందిన విద్యార్థులు 2024 %-%25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి.వీ శ్రవణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్, రిజి స్ట్రేషన్ దశలు ఉంటాయన్నారు. మొదటి దశలో ఈ పాస్ వెబ్సైట్లో నూతన/రిన్యూవల్ రిజిస్ట్రేషన్లో భాగంగా ఆధార్కార్డు నంబర్ సమర్పించి, ఎస్ఎస్సీ వివరాలతో సరి చేసుకోవాలన్నారు. రెండో దశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒక వేళ వివరాలు సరిపోకపోతే విద్యార్థి ఉన్న రికార్డు ఆధారంగా మీసేవా కేంద్రాల్లో అప్డేట్ చేయాలన్నారు. మూడో దశలో గతంలో మాదిరిగా వేతనాల వివరాలను పూర్తిగా నింపి, దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా కలెక్టరేట్లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి : ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రాజబాబు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆర్టీసీ సమ్మెలో ప్రాణాలు వదిలిన ఎంతోమంది అమరులు వారి త్యాగాలు మరువలేనివని ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు రాజబాబు అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు టి జి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో “2019 సమ్మె సందర్భంగా ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ ఆర్టీసీలో విద్యుత్తు బస్సులను సంస్థనే కొనుగోలు చేయాలని, సంస్థలో సరిపోను సిబ్బందిని రిక్రూట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులకు రావలసిన వివిధ రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికులకు రావలసిన 173 నెలల డి ఎ అరియర్స్ ఇవ్వాలని కోరారు, 2021 పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు అపాయింటెడ్ డే ప్రకటించాలన్నారు, ఆర్టీసీలో సంఘాల పైన నిషేధాన్ని ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు, అనంతరం రామచంద్రయ్య మాట్లాడుతూ సమ్మె సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నియంతృత్వ మాటల పోకడలతో డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి తో మొదలైన మారణ హోమం 36 మంది ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో శివరాం, రంగయ్య, పరిపూర్ణయ్య, నాగయ్య, రాములు, రాజగోపాల్ తదితరులు ఉన్నారు.

## అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ భూమిలో అక్రమంగా మట్టి తెచ్చిపోసారని వారాహి సంస్థకు రూ. 5. 12 కోట్ల జరిమానాను అధికారులు విధించగా, గతంలో ఇక్కడున్న ఏడీ మైన్స్ తాను ఇక్కడి నుంచి జనగామకు బదిలీ కావడానికి ఒక్కరోజు ముందు అక్కడ ఉన్న మట్టిని అక్కడే తవ్వి పోసారని, అందుకే ఆ జరిమానాను వారాహి సంస్థ చెల్లించాల్సిన అవసరం లేదంటూ ఉత్తర్వులు ఇచ్చి వెళ్లిపోయారని గుర్తు చేసారు. ప్రస్తుతం అక్కడున్న మట్టి మొత్తం బయటి నుంచి అక్రమంగా తెచ్చిపోసారనే విషయాన్ని ఫోర్ మెన్ కమిటీ నిర్ధారించిన నేపథ్యంలో అప్పటి ఏడీ మైన్స్ పై కూడా చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. సర్వే నెంబర్ 118/పి లో ఉన్న భూమి అసైన్డ్ భూమి అని దీనికి అధికారులు ఎన్‌ఓసీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఈ అధికారులపై తాను చీఫ్ సెక్రటరీకి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. సర్వే నెంబర్ 118/పి భూమికి ఇచ్చిన ఎన్‌ఓసీని రద్దు చేయాలని, అక్కడ పూడ్చి వేసిన కాల్వను తిరిగి అక్కడే తవ్వించాలని, ధ్వంసం చేసిన స్మశాన భూమిని పరిరక్షించాలని కూడా అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు.

## మన్నానూర్‌లో గద్దర్ భారీ విగ్రహం ఆవిష్కరణ



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** నల్లమల ప్రాంతంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూరు అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ భారీ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. గద్దర్గలం వ్యవస్థాపకులు కొల్లూరి సత్యన్నా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ప్రొఫెసర్ కంచ ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు ముఖ్య అతిథులు గా అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు విమలక్క, గద్దర్ కూతురు వెన్నెల, పసునూరి రవీందర్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న ,గోపాల్ ,మురళి, ప్రధాన భక్త సుదర్శన్, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున గద్దర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**లింగాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లింగాలలో మార్కెట్లో ప్రత్యేక మండపంలో కొలువుతీరిన దుర్గామాత శనివారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ కోదండరామ స్వామి దేవాలయ అర్చకులు రామాచార్యులు వేద మంత్రోచ్చారణల మధ్య వైభవోపేతంగా సామూహిక నిత్య పూజలతో పాటు మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. రాత్రివేళల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మ ఆడుతుండగా,చిన్నారులసంస్కృతికకార్యక్రమాలు అలరిస్తున్నాయి.



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శక్తి పీఠం లో ఘనంగా దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారము ఆశ్వయుజ శుద్ధ తదియ ఉదయం 10:30 అమ్మవారికి అభిషేకం,అర్చన, గాయత్రి హోమము, మధ్యాహ్నం అన్నదానం, మరియు , 06:30 జ్ఞానయజ్ఞంలో భాగంగా శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్య స్వామి శాంతానంద పురోహిత్ చేత ప్రవచనం, ముఖ్య అతిథులుగా విచ్చేసిన భీమయ్య గౌడ్ దంపతులు, రవీందర్ కు సన్మాన కార్యక్రమం తదుపరి అమ్మవారికి మహా మంగళ హారతి, భక్తులులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలో వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని బండరుపల్లి, లాల్ కోట, పళ్ళ మర్రి ,చిన్నచింతకుంట, ముచ్చింతల, తిరుమలపూర్ కురుమూర్తి తదితర గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని శ్రీ గంగాభవాని ఆలయంలో భక్తులకు ఉచిత అన్నదానాన్ని నిర్వహించారు.దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆయా మండపాల వద్ద మహిళలు బొడ్డెమ్మలు, చిన్నారులు కోలాటాలతో సందడిగా మారాయి.

## జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నర్వ మేజర్ న్యూస్:** బిజెపి సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు నర్వ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు గెలిచేందుకు భారీగా సభ్యత్వ నమోదు చేయించాలని, ప్రతి బూత్ నుంచి అధిక సంఖ్యలో సభ్యత్వం చేయించాలని కోరారు ప్రతి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమనికి మంచి స్పందన వస్తోంది అని దేశని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వన్ని బలపరుస్తూ మేము కూడా బీజేపీలో చేరుతాం అని పెద్ద ఎత్తున యువత ముందుకు వస్తున్నారు అని తెలిపారు. తదితర అనంతరం వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి , బీజేపీ మండల సభ్యత్వ నమోదు కో-కన్వీనర్ డీజే రవి , మండల నాయకులు విజయ్ రామ్ , కతలప్ప , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకట స్వామి సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 95 వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో శనివారం అధికారికంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ వెంకటస్వామి, చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అదనపు కలెక్టర్ మాట్లాడుత పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర, మంత్రిగా ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా గడ్డం వెంకటస్వామి పేద, బడుగు బలహీనర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ పీ ఆర్ ఓ ఎం.ఏ. రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్, కలెక్టరేట్ ఏవో జయసుధ, సూపరింటెండెంట్, కళాజాత బృందం పాల్గొన్నారు.

## తీరనున్న కరెంటు సమస్య..



**కోస్గి మేజర్ న్యూస్:** కొన్ని రోజులుగా నెలకొన్న కరెంటు సమస్యలను స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జు సంగీత శనివారం పరిష్కరించారు. పట్టణంలోని టీచర్స్ కాలనీకి గత కొన్ని రోజులుగా పట్టిపీడిస్తున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వల్ల కాలనీకి శాశ్వతంగా కరెంటు సమస్యలను తీర్చారు. ప్రతిరోజు విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్న కాలనీవాసులు స్థానిక కౌన్సిలర్ కు సమస్యను తెలపడంతో స్పందించిన కౌన్సిలర్ బెజ్జు సంగీత సమస్య పరిష్కారానికి విద్య శాఖ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించారు. శనివారం విద్య శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టి ట్రాన్స్ఫార్మర్ బిగించడంతో ఇది సమస్య తీరింది, దీంతో కాలనీవాసులు కౌన్సిలర్ చొరవ ను ప్రసంసిస్తూ అభినందనలు తెలిపారు. సందర్భంగా కాలనీవాసులు రఘునాథ్ రెడ్డి,బెజ్జు సుధాకర్, నాగులపల్లి సాయిలు,ఎజాజ్,జనార్దన్ తదితరులు ఉన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు

### - లైట్లను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు నేడు బెక్కె%శీ% గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రా%శీ%చంద్రారెడ్డి ,తేజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన టువంటి రామచంద్ర రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా బెక్కె%శీ% గ్రామం ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి పథంలో కొనసాగుతుందని ప్రజలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జె శ్రీను, అల్లం కురుమూర్తి,గోవింద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అడవిలో తప్పిపోయిన చెంచు యువకుడు - లభ్యం కానీ ఆచూకీ

- తప్పిపోయిన నిమ్మల శంకర్ కోసం వారం రోజుల నుండి అడవిలో చెంచులు గాలింపు
- భర్త రాక కోసం భార్య ఎదురుచూపులు- ఆందోళనలో కుటుంబం
- వారం రోజులు దాటిన స్పందించని అధికారులు - చెంచులు ఆరోపణ



**లింగాల,మేజర్ న్యూస్ :** నల్లమల అటవీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తుల సేకరించడానికి వెళ్లిన చెంచు గిరిజన యువకుడు నిమ్మల శంకర్ గల్లంతయి వారం రోజులు గడుస్తున్న అతని ఆచూకీ లభ్యం కాకపోవడంతో పెద్ద మిస్టరీగా మారగా కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం లింగాల మండల పరిధిలోని ఎర్ర పెంటకు చెందిన నిమ్మల శంకర్ అనే చెంచు యువకుడు, శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ముడతల కృష్ణతో కలిసి 28న అడవి ఉత్పత్తుల సేకరించడానికి సలేశ్వరం వెళ్లే దారి నుంచి ఎంద్రకాయ చెలిమి గుట్ట వైపుకు వెళ్లారు. శనివారం రాత్రి ఇద్దరూ అడవిలో పడుకున్నారు. 29 ఉదయం శంకర్ కనిపించకపోవడంతో పరిసర ప్రాంతాల్లో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో అత్యంతరం లేక ఉడతల కృష్ణయ్య 29వ తేదీ సాయంత్రం ఎర్ర పెంటకు చేరుకొని తప్పిపోయిన శంకర్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అతను తప్పిపోయి ఏడు రోజులు కావస్తున్నప్పటికీ నేటి వరకు ఆ వ్యక్తి ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాధితుడి భార్య నిమ్మల లక్ష్మమ్మ, తల్లి నిమ్మల వీరమ్మ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తన భర్త ఏమయ్యాడో అంటూ భార్య రోదనలు అందరిని కలచి వేసింది.ఈ నెల 3న చెంచు గిరిజనులు పోలీసులు,అటవీ శాఖ లతో కలిసి అడవి ప్రాంతంలో అతని కోసం గాలించిన ఆచూకీ లభ్యం కాలేదు. చెంచు గిరిజన యువకుడు ఆచూకీ కోసం ఐటిడిఏ, పోలీస్ శాఖలు సరైన విధంగా స్పందించడం లేదని శనివారం ఎర్రపెంటలోని చెంచు గిరిజనులు ఆరోపించారు.తన భర్త వారం రోజుల నుంచి కనిపించడం లేదని అసలు ఉన్నాడా లేదా తెలియడం లేదని భార్య లక్ష్మమ్మ, తల్లి వీరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.తనకు ఐదు మంది సంతానమని ముగ్గురు కూతుళ్లు,ఇద్దర కుమారులు లో మూడు నెలల పసికందు ఉన్నారని ఆమె రోధిస్తూ తెలిపారు. కుటుంబాన్ని పోషించే తన భర్త ఆచూకీ తెలియకపోతే తాను తన పిల్లలు బ్రతకడం కష్టమని, రేషన్ బియ్యం కొనుగోలు చేయాలన్న భర్త వేలిముద్రనే అవసరమని లేకపోతే సరుకులు కూడా రావని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. నిమ్మల శంకర్ వెంట వెళ్లిన కృష్ణయ్యను పోలీసులు, అటవీ శాఖ వారు ప్రశ్నించి గ్రామాన్ని వీడి ఎక్కడికి వెళ్లకూడదని ఆదేశించారు. నిమ్మల శంకర్ ఆచూకీ కోసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హెలికాప్టర్ ద్వారా అటవీ ప్రాంతంలో గాలింపు లు చేపట్టి ఆచూకీ తెలుసుకోవాలని చెంచు గిరిజనులు డిమాండ్ చేశారు.

# సనాతధర్మం కాపాడుదాం, సాంప్రదాయ వస్త్రాలు దరిద్దాం

### - దేవాలయాలల్లో నేనుసైతం వినూత్న ప్రచారం - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్,మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నేనుసైతం వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది. దేవాలయాలకు వచ్చే భక్తులు టీ షర్ట్, జీన్స్ వద్దు... సాంప్రదాయమే ముద్దు అంటూ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను, స్టికర్లను ఏర్పాటు చేశారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లాలోని అడ్డాకల్ మండలం కందూరు గ్రామ పరిధిలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బ్యానర్లను గోడ పత్రికలను నూతనంగా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా దేవాలయానికి వచ్చే భక్తులకు భక్తి శ్రద్ధలతో రావాలని, టీ షర్ట్ జీన్స్ వస్త్రాలతో కాకుండా సాంప్రదాయమైన దుస్తులు ధరించి గుడికి రావాలని దిడ్డి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ నేపథ్యంలోనే పలు దేవాలయాల్లో బ్యానర్స్, స్టిక్కర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సనాతధర్మం కాపాడాలని, అందులో భాగంగానే మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఈవో రాజేశ్వర్ శర్మ,, క్లర్కు అనంతశర్మకు నేనుసైతం సభ్యులు మంగరాయి వెంకటేష్ స్టిక్కర్లు,, బ్యానర్ల అందజేశారు. అత్యంత పురాతనమైన, దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చే భక్తులకు సాంప్రదాయ దుస్తులతో రావాలని గుడి వెలుపల స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రాజేశ్వర్ శర్మ,, క్లర్క్ అనంతశర్మ తదితరులు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములపై సీఐ దాడి సరే ఇది కాదు



**కోస్గి మేజర్ న్యూస్:** నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దుర్గామాత మాలాధారణ చేసుకున్న స్వాములపై కోస్గి సీఐ దురుసుగా ప్రవర్తిస్తూ భౌతిక దాడికి పాల్పడన్నీ నిరసిస్తూ దుర్గామాత మలధరణ స్వాములు శుక్రవారం అర్ధరాత్రి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మాలధారణలో ఉన్న స్వాములు పట్టణంలో దుర్గామాత మంటపానికి వెళ్తున్న సందర్భంలో రోడ్డుపై ఒక మతానికి చెందిన వ్యక్తి హిందూ మతానికి చెందిన అమ్మాయితో మాట్లాడడానికి గమనించిన స్వాములు ఆ వ్యక్తిని స్థానిక పోలీసులకు అప్పగించి ఆ వ్యక్తి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో గుంపులుగా ఉన్న ఇరు వర్గాల వ్యక్తులను పంపించే ప్రయత్నంలో స్థానిక సీఐ దుర్గామాత మాలధారణ చేసుకున్న స్వాములను బూతులు తిడుతూ భౌతిక దాడికి పాల్పడడంతో వారు అర్ధరాత్రి రోడ్డుపై బైఠాయించి స్థానిక సీఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. విషయము తెలుసుకున్న నారాయణపేట డీఎస్పీ లింగయ్య సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం హిందూ సంఘాల నాయకులతో సంప్రదింపులు జరిపి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసిన స్వాములు ఆందోళనను తీవ్రతరం చేయడంతో సీఐ చర్యల పట్ల ఉన్నతాధికారులకు నివేదిస్తామని, తదుపరి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో స్వాములు ఆందోళన విరమించారు. సుమారు మూడున్నర గంటల పాటు తాండూర్ మహబూబ్నగర్ ప్రధాన రహదారిపై హిందూ సంఘాల ఆందోళన కారులు నిరసన విరమించారు.

# పీయూ అధ్యాపకుడికి డాక్టరేట్ -అభినందన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఏంబిఏ విభాగం యందు గత దశాబ్ద కాలానికి(2009 నుంచి ఇప్పటివరకు) అధ్యాపకుడిగా పనిచేస్తున్న జావెద్ మహమ్మద్ ఖాన్ బిర్ టికెంద్రజిత్ విశ్వవిద్యాలయం, మణిపూర్ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ జావేద్ ఖాన్ ను రిజిస్టర్ మధుసూదన్ రెడ్డి పియు అధ్యాపకులు శనివారం అభినందించారు .డా వాణిశ్రీ తల్లూరి పర్యవేక్షణ లో “ఎనాలిసింగ్ ది ఎఫెక్ట్స్ ఆన్ కన్స్యూమర్ బైయింగ్ బిహేవియర్ త్రు గ్రీన్ మార్కెటింగ్ ప్రాక్టీసెస్ అనే అంశం పై తీసిస్ సమర్పించారు.జావేద్ తల్లిదండ్రులు మిస్సెస్ అండ్ మిస్టర్ సమద్ ఖాన్. మహబూబ్ నగర్ పట్టణం లో వల్లబ్ నగర్ లో నివాసం ఉంటున్నారు. విద్యాభ్యాసం పదవ తరగతి బోధిని స్కూల్ లో, ఇంటర్, డిగ్రీ ఆదర్శ కాలేజీ లో,పీజీ అప్పటి ఓయూ పీజీ సెంటర్ లో పూర్తి చేశారు.2015 లో సెట్ లో అర్హత సాధించారు.ఈయన విద్యార్థులు పలు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారు.ఈయన చేసిన పరిశోధనా పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్ లో ప్రచురితమయ్యాయి. పలు సదస్సులలో పత్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డా జావెద్ మహమ్మద్ ఖాన్ ను అభినందిస్తూ, ప్రస్తుతం మార్కెట్ లో ఆర్గానిక్ ఆధారిత ఉత్పత్తుల తయారీ మరియు వాటి అమ్మకాలలో గ్రీన్ మార్కెటింగ్ సూత్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని, గ్రీన్ మార్కెటింగ్ సాంకేతిక తను సాధారణ వ్యాపారస్తులు కూడా అధిక లాభాలు అర్జించవచ్చునని,విస్తృతంగా పరిశోధన చేయడం ద్వారా గ్రామీణ రైతులు అనవసర పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉండదని అన్నారు.డాక్టర్ జావెద్ మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ సుదీర్ఘ ప్రయాణంలో నా తోడున్న నా గురువులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, మిత్రులకు, ధన్యవాదములు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్,వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య,డా అర్జున్ కుమార్,డాక్టర్ రవికుమార్ డాక్టర్ భూమయ్య డాక్టర్ రవీందర్ రెడ్డి,డానాగసుధ డా అరుంధతి ,డా శ్రీధర్ రెడ్డి, డా శివకుమార్ సింగ్,డాక్టర్ బషీర్ అహ్మద్, సోమేశ్వర్, డాక్టర్ రవి కాంత్ డాక్టర్ ఈశ్వర్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
6 అక్టోబరు 2024

## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణా కార్యక్రమం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం వంగూరు చారగొండ మండలాల పరిధిలోని గ్రామ మంచినీటి సహాయకులకు మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి పంపు మరియు బోరుబావి మరమ్మతులపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ శ్రీధర్ రావు గ్రిడ్ ఈ ఈ సుధాకర్ సింగ్ చేతుల మీదు గా శిక్షణ పొందిన గ్రామ మంచినీటి సహాయకులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంట్రా ఏ ఈ నాగమణి చారగొండ ఇంట్రా ఏ ఈ రితేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశం మెచ్చిన బడుగు బలహీన వర్గాల నాయకుడు కాక (వెంకటస్వామి) అని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్పర్సన్ కల్పన అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ కల్పన, కమిషనర్ నరేష్ బాబులు పాల్గొని వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోని పీడిత ప్రజలకు ఆయన చేసిన సేవలు అద్వితీయం అన్నారు. పీడిత, బాధిత ప్రజలు ఉంటే వారికి అండగా అక్కడ గడ్డం వెంకటస్వామి (కాక) ఉండేవారని తెలిపారు. తెలంగాణలోని పేద ప్రజల గుండెల్లో కాక నేటికీ సజీవంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరనియం - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరనియమని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి అవరణలో కలెక్టరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమర యోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతో ముఖ్యపాత్ర పోషించారని, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మి నారాయణ, ఏ.ఓ. వీర భద్రప్ప, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ ,ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి సరోజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కేంద్ర మాజీ మంత్రి జి.వెంకట స్వామి జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో అధికారికంగా నిర్వహించిన గడ్డం వెంకట స్వామి జయంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు లు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా,పార్లమెంట్ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన గడ్డం వెంకట స్వామి దళిత,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం విశేష కృషి చేశారని అన్నారు.అంబేద్కర్ కళాశాల స్థాపించి విద్యారంగం లో కూడా డొనేషన్ లు లేకుండా పేద వర్గాల విద్యార్థులకు విద్య ను అందించారని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోహన్ రావు, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీనివాస్,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా,బి. సి.సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్,చేనేత,జౌళి శాఖ అధికారి బాబు,కలెక్టరేట్ ఏ. ఓ.శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా వివాహ షష్టిపూర్తి వేడుకలు

### -గురువు దగ్గర ఆశీర్వాదం పొందిన పూర్వ విద్యార్థులు.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1988-89 మరియు 1989-90 బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు తమ గురువు ఆకుల శివ రాజ లింగం వివాహ షష్టిపూర్తి వేడుకకు హాజరై ఘనంగా సన్మానించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల ఆయన నివాసంలో వివాహ షష్టిపూర్తి వేడుకను అత్యంత నిరాడంబరంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు పెద్దమందడి కి చెందిన పూర్వ విద్యార్థులతో పాటు వనపర్తికి చెందిన కవులు కళాకారులు సాహితీవేత్తలు పాల్గొని ఘనంగా సన్మానించారు. 1989-90 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు శివరాజ లింగం దంపతులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి పట్టు వస్త్రాలతో ఒడి నించి బంగారు ఉంగరాన్ని తొడిగి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో శారదా చారి, పద్మ,నాగరాణి, శోభా రాణి, ఎన్. విజయలక్ష్మి, ఎం.ప్రకాష్, నరేందర్ గౌడ్, కె. కొండన్న సాగర్, శశి భూషణ్, జి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఉట్ల కోనేరులో గల శివాలయం, హనుమాన్ ఆలయం వద్ద జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వుట్ల కోనేరులో ఉన్న ఆంజనేయస్వామి శివాలయాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామని అన్నారు. నాణ్యమైన నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్కు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, తదితరులు ఉన్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో వాసవి మాత



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 54 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం వాసవి మాత గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వందలాది మంది భక్తులు నిత్య పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిళ్ళ కంటి హరిబాబు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నేతృత్వంలో విశేష పూజా కార్యక్రమాలు సామూహిక కుంకుమార్చన డోలోత్సవం నిర్వహించారు. అనంతరం పాలాభిషేకం చేపట్టారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ కళ్యాణోత్సవం భక్తులను అలరించింది ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పట్టణ ఆర్యవైశ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కాకా 95వ జయంతి

**పాలమూరు మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల గొంతుకగా,



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గుడిసెల వెంకటస్వామి 95 వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో -ఆర్డినేటర్ బ్యాటరీ వెంకట్ స్వామి ఆధ్వర్యంలో గుడిసెల వెంకటస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్యాగరి వెంకటస్వామి మాట్లాడుతూ దళితులు పేదల సమస్యలపై రాజులేని పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడు గుడిసెల వెంకటస్వామి అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్యాగరి దాసు, జిల్లా కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్, జిల్లా యువజన నాయకులు పత్తి మహేందర్, గోనెల ఆనంద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి గౌరీదేవి పూజ చేసి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలు పూర్తి చేశారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల అపురూపమైన పండుగ, మన బతుకమ్మ అంటు పేర్కొన్నారు, అనంతరం ఆటపాటలతో విద్యార్థులు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణు, సదానందం గౌడ్, మల్లేష్ భీమేష్, బాలరాజ్, రాజేష్, మల్లికార్జున్,మహబూబ్ అలీ, జుబేర్ ,లక్ష్మి కాంత్ సాగర్ , లక్ష్మయ్య , నర్సింహులు, హైమద్ కళాశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలో గల యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటి మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ,సంస్కృతికి ప్రతిరూపం బతుకమ్మ పండుగ అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు లెక్చరర్స్ బృందం,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని అలాంటి వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కల్వకుర్తి ముస్లీం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన నారింగనాథ్ అనే పూజారి ఓ బహిరంగ సభలో మహమ్మద్ ప్రవక్తపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా శనివారం కల్వకుర్తి పట్టణంలో ముస్లీం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ముస్లీం మతగురువులు,యువకులు పాతబస్తీలోని జామ మస్జీద్ నుండి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నారింగనాథ్ పూజారి దిష్టిబొమ్మను దగ్ధం చేసి అతనిపై పోలీసులు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మాధవరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ ప్రాంత నారింగనాథ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త పట్ల అవమానకర తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యల వల్ల దేశ వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో అన్నదమ్ముల వలె కలిసిమెలిసి వెలుగుతున్న హిందూ,ముస్లీం సోదరుల్లో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడ్డారు. నారింగనాథ్ పూజారి మాటలు ముస్లీం మతస్థుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని వెంటనే ముస్లీం సమాజానికి నారింగనాథ్ పూజారి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఏజాస్, తహేర్అలీ,మాజీ కౌన్సిలర్ మక్బూల్,ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సత్తార్,ముస్లీం జేఏసీ నాయకులు పప్పు, మసూద్,ఖాదర్,విక్కి,ఇంతియాజ్ ఖాన్, సోఫి,ఖాదర్, యాహియా ఖాన్,నాసర్ ఖాన్,సాలం,సోఫీ,ఖుద్దుస్, అఖిల్,మత గురువులు ఉన్నారు.

## ఉప సంచాలకులు సుదర్శన్ కి ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి ఆధ్వర్యంలో నూతనంగా ఎక్సి సంక్షేమ శాఖ ఉపసంచాలకులుగా పదవి బాధ్యతలు చేపట్టిన సుదర్శన్ కుమార్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థిక సామాజికంగా వెనుకబడ్డ పేద పిల్లలు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో చదువుకుంటున్నారని, ప్రతినెలా హాస్టల్ లను తనిఖీ చేసి అందులో ప్రకారం భోజనం వసతి కల్పించేలా, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలనికోరారు. డిడి ని సన్మానించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు బ్యాగరి దాసు, జిల్లా కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్, జిల్లా యువజన నాయకులు పత్తి మహేందర్, గోనెల ఆనంద్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ప్రైవేటు వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం పత్తి చేను పనులకు వెళ్తున్న కూలీల ఇబ్బందులు



**లింగాల,మేజర్ న్యూస్:** ప్రైవేట్ వాహనాల్లో కెపాసిటీకి మించి ఎక్కువమందితో ప్రమాదకరమైన ప్రయాణంలో పత్తి చేనుల్లో పనిచేసే కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. లింగాల- తెలకపల్లి ప్రధాన రహదారి లో ఒక్కొక్క ఆటోలో కెపాసిటీ కన్న అధికంగా కులీలను తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి రోజు ఒక ఆటోలో సుమారు 30-40 మందిని ప్రాణాంతక ప్రయాణం సాగుతున్నది. రాంపూర్ స్టేజి మీదుగా ప్రతి రోజు 50 మించి ఆటోలు తరలుతున్నాయి.ప్రైవేట్ వాహనాల యజమానులు ఇష్టానుసారంగా కూలీల తరలిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. ఒక ఆటో కు ఒక రోజు 2 నుంచి 3 వేల దాకా కిరాయి వస్తున్నాయి. ప్రైవేట్ వాహనదారులు విద్యార్థుల, ప్రజలు ప్రాణాలతో చెలగటం ఆడుతున్నారు.ఇప్పటికైన బల్మూర్, లింగాల,తెలకపల్లి. పెద్దకొత్తపల్లి తదితర ప్రాంతాల నుండి కూలీలు పత్తి చేనుల పనుల కోసం తెలకపల్లి మండలం కర్వంగ, గౌరెడ్డ పల్లి,దసుపల్లి,తల్లపల్లి తది తర ప్రాంతాలకు ప్రతి నిత్యం తరలివెళ్ళుతునారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు పోలీసులు ప్రమాదాలు జరగక ముందే ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతూ ఆటోలను తనిఖీలు నిర్వహించి కెపాసిటీ కి మించి ప్రయాణకులు ప్రయాణం చేయకుండా చూడాలని విశిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన రికార్డు అసిస్టెంట్ను సస్పెండ్ చేయాలి-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజేష్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని గర్ల్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన రికార్డ్ అసిస్టెంట్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి రాజేష్ కోరారు. ఈ సందర్భంగా వి.రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి వచ్చిన పంతులే ఈ విధంగా ప్రవర్తించడం సరైనది కాదని అన్నారు.అతన్ని తక్షణమే విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, శివ,విద్యార్థులు పాల్గొన్నారు.

### మరణించిన మిత్రుల కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మిత్ర బృందం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ గ్రామానికి చెందిన బుడిడి శ్రీనివాసులు,చాకలి భాస్కర్ 2007-2008 పదవ తరగతి బ్యాచ్ చెందిన మిత్రులు అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది బూడిది శ్రీనివాసులు, కుటుంబానికి 17000 వేల రూపాయలు చాకలి భాస్కర్ కుటుంబానికి 10,000 వేల రూపాయలు ఆ బ్యాచ్ మిత్రులందరు కలిసి తోచిన ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది భవిష్యత్తులో ఏ ఆపద వచ్చిన వారి కుటుంబానికి అండగా ఉంటు సహాయం చేస్తామని వారి కుటుంబాలకు మనోధైర్యం చెప్పడం జరిగింది.

## అశ్విని నర్సిములు కు అభినందనలు తెలిపిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థాన ఆలయ కమిటీ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** స్థానిక వెంకటేశ్వర దేవాలయం లో డీఎస్సీలో జిల్లా స్థాయి స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగం లో 6వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అశ్విని నర్సిములు ని అభినందించిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జాజిమి వీరభద్రయ్య, చిట్టెం మాధవ రెడ్డి,కెంచే ఉదయభాను, పంది రామచంద్రయ్య, జట్రం గోవర్ధన్ గౌడ్, భోగం బాలయ్య, జుట్ల సత్యనారాయణ గౌడ్, బోర్ల శివాజీ, శ్రీనివాస్ గౌడ్, జట్రం లక్షణ గౌడు, వల్ప్ ఆనంద్ ముదిరాజ్ , అశ్విని సత్యనారాయణ, చాకలి శేఖర్,నీరటి రామాంజనేయులు ముదిరాజ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ పోటీలలో కొండాపూర్ గురుకుల విద్యార్థికి బంగారు పతకం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈనెల 3 నుండి 5 వరకు జడ్చీహెచ్ఎస్ కోస్గిలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య 17 సంవత్సరాలలోపు బాలబాలికల హ్యాండ్ బాల్ పోటీలలో స్థానిక కొండాపూర్ గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆర్ గణేష్ ఉమ్మడి మహబూబ్నగర్ జట్టు తరపున పాల్గొని జట్టు మొదటి స్థానం సాధించడంలో లో కీలక భూమిక ప్రదర్శించి బంగారు పథకం సాధించారని కోచ్ ఫిజికల్ డైరెక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ విజయం పట్ల గురుకులం ప్రిన్సిపల్ రాజారాం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పిఈటి సుగుణాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

## దాతల సహకారంతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గోపురం నిర్మాణం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ లోని చారిత్రక దేవాలయం అయినా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దాతల సహకారంతో ఆలయ గోపురం( శిఖర) నిర్మాణం శనివారం పూజా కార్యక్రమంతో శిఖర నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఇట్టి కార్యక్రమం లో ఆలయ పూజారి సుంకు నర్సిములు,బోయ బాలకిష్టయ్య టీచర్, చిట్టెం మాధవ రెడ్డి, జాజిమి వీరబాద్రప్ప,చిట్టెం రాఘవరెడ్డి, కెంచే ఉదయభాను, బోర్ల శివాజీ, గాజుల శివకుమార్, జుట్ల సత్యనారాయణ, నేరటి రాంచంద్రయ్య ముదిరాజ్ , జుట్ల శ్రీనివాస్ గౌడ్ , పంది రామచంద్రయ్య, జట్రం గోవర్ధన్ గౌడ్, భోగం బాలయ్య, జట్రం లక్ష్మణ గౌడు, వల్ప్ ఆనంద్ ముదిరాజ్ , అశ్విని నర్సిములు, అశ్విని సత్యనారాయణ, చాకలి శేఖర్,నీరటి రామాంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 68వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి లెవల్ చైంపాయిన్ షిప్ బహుమతులు అందజేసిన చిట్టెం మాధవరెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు 68వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి లెవల్ చైంపాయిన్ షిప్ బహుమతులు అందచేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చిట్టి మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో నైపుణ్యం పొందాలని కోరారు. రాష్ట్ర స్థాయి క్రీడలు ధన్వాడ లో జరుపడం చాలా సంతోషం అని భవిషత్ లో ఇంకా ఎన్నో కార్యక్రమం లు ఇక్కడ జరగాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో చిట్టెం మాధవరెడ్డి గాజుల శివకుమార్, మార్కెట్ యార్డు మెంబర్ నీరటి రామచంద్రయ్య ముదిరాజ్, జట్రం లక్ష్మయ్య గౌడ్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, గొని శ్రీనివాస్ ముదిరాజ్, గాజుల శివకుమార్, డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపాల్ మ్యూజిబ్, రెహమాన్ ఖాన్, పిఇటి లు ఊసురవి, మాదారం రామ్మోహన్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, ఆనంద్ గౌడ్, ఖదీర్ పాషా, ఇషఫ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నపిల్లలకు లయన్స్ క్లబ్ టీఎక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ మరియు టీఎక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత పీడియాట్రిక్ కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరం పట్టణంలోని నేడు ఎస్ఆర్ గార్డెన్ లో ఉంటుందని ఈ శిబిరంలో పుట్టుకతో గుండె జబ్బు ఉన్న చిన్న పిల్లలకు పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయితే వారికి ఆపరేషన్ మరియు మందులతో చికిత్స ఉచితంగా అందించబడుతుందని లక్షల్లో ఖర్చు అయ్యే గుండె ఆపరేషన్ లను ఉచితంగా నిర్వహించి పిల్లల జీవితాన్ని కాపాడాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ తమ తమ ఊర్లలో గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నపిల్లలను ఈ శిబిరానికి తీసుకువచ్చి మంచి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంతోపాటు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కూడా ఉంటుంది. ఈ హెల్త్ క్యాంపులను ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈ మంచి అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని క్యాంప్ కోర్డినేటర్ లు దిలిప్ కులకర్ణి అల్తాఫ్ అహ్మద్ డా. వై. మల్లికార్జున్ డా. సౌమ్య కోరారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గడ్డం వెంకటస్వామి జీవితం ప్రజలకు ఎంతో ఆదర్శం..!! -డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్వతంత్ర సమరయోధుడు కేంద్ర మాజీ మంత్రి భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దివంగత గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా డిఎస్పీ ఎన్ లింగయ్య గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... నిరుపేదల పక్షపాతిగా ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచిన మహనీయుడు, రాజకీయాల కన్నా సమాజ శ్రేయస్సుకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి ఉన్నత భావాలు కలిగిన మహా మనిషి కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని ఆయన జీవితం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, డీపీఓ సూపరిటెంట్ శంకర్ లాల్, ఆర్ఎస్ఐ శివశంకర్, డిపిఓ డిసిఆర్బి స్టాఫ్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలి: -ఎస్ఐ వెంకటేశ్వర్లు.



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో, ఎర్రగుట్ట దగ్గర ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ గాయత్రి, ఏ ఎస్ ఐ ఆంజనేయులు, పోలీసులు హన్మంతు,తది తరులు పాల్గొన్నారు.

### కెంచే జయప్రకాశ్ ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కెంచే జయప్రకాశ్ గుండె ఆపరేషన్ చేసుకునేందుకు అయన ఆరోగ్య యోగక్షేమలు తెలుసుకుని తొందరగా కోలుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో చిట్టెం మాధవ రెడ్డి, బోర్ల శివాజీ, జట్రం లక్ష్మణ్ గౌడ్, పెదుమాతి గోపి కృష్ణ, ఈరనగురు శంకర్, పూజారి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల లోని గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2011- 2012 పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం లింగాల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 12 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు గుర్తుపట్టుకొని 'ఆత్మీయతను పంచుకున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవసంబంధాలు, విలువలు అంతరించి పోతున్న సందర్భంగా 12 ఏళ్ల తర్వాత స్నేహితులు ఒకచోట కలుసు కుని ప్రేమానురాగాలు పంచుకోవడం మానవ విలువలను కాపాడుకోవడానికి చేసిన కృషి గొప్పదని వక్తలు కొనియాడారు. విద్యాబుద్ధులు నేర్పించిన అలనాటి గురువులైన శ్యామ్, శ్రీనివాసులు, పండు, గజేంద్ర శ్రీనివాస్, చెన్నయ్య, సైదులు, లక్ష్మీకాంతరావు, లక్ష్మయ్య, అనురాధ లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటోలను అందజేశారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైన దని చదువుకొని తాము నేడు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో, వృత్తులలో ఉన్నతమైన స్థానంలో గౌరవంగా ఉండడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తరుణ్ ,శ్రవణ్ కుమార్, సురేష్, బాలు, సీతారాం, శివ, సతేశ్వరం, పద్మ, ఐశ్వర్య ,చందన, ఉమాదేవి, వరలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు అండదండగా నిలుస్తా : ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మెజర్‌న్యూస్:** ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయంతో ముందుకు వెళ్దామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గన్యాగుల గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహేష్ ముదిరాజు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడిగిన విధంగా జిల్లా కలెక్టర్ తో చర్చించి ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు. వీధిలైట్ల సమస్య కోసం వినతిపత్రం అందించాలని కోరారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను ఆదుకునేందుకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేయాలని శాఖ ఏడిని ఆదేశించారు. ప్రభుత్వం ముదిరాజులను ఆదుకునేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని అధిక ప్రయోజనం పొందాలని కోరారు. నియోజకవర్గంలో అత్యధిక మందికి లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఈ నెల 7న జాబ్ మేళా

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరంలోపు వయస్సుతో పాటు ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం కర్నూలు గద్వాల జిల్లాలలో గల వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అమే తెలిపారు. వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీ నుండి 150 ఖాళీలు ఉన్నట్లు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా ఈ నెల 7న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు బీసీ స్టడీ సర్కిల్ లో నిర్వహించనున్నట్లు, ఇతర వివరములకు సెల్ నెంబరు 8309921730 కు సంప్రదించాలని తెలిపారు.

## ఐ.టి.ఐ. కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట మేజర్ న్యూస్: ప్రభుత్వ ఐ.టి.ఐ లో ప్రవేశానికి దరఖాస్తు చేసు కోనుటకు ఈ నెల చివరి తేది 9 తారీఖు వరకు ఉన్నట్లు ప్రభుత్వ బాలికల ఐ.టి.ఐ , మహబూబ్ నగర్ మరియు నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎస్ . గోపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేసారు ఐ.టి.ఐ. లలోని ఆరు కోర్సులకు 01-08-2024 నాటికి 14 సంవత్సరాలు నిండి 10 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని , విద్యార్థులు ఈ దరఖాస్తునకు అర్హులు . ఆసక్తి , అర్హతకల విద్యార్థిని విద్యార్థులు https://iti.telangana.gov.in వెబ్ సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ 171 బాలికల మహబూబ్నగర్ / ఖాళీగా ఉన్న సీట్లలో అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు 9 తారీఖు వరకు ఉదయం 11.00 గంటలలోపు హాజరు కావచ్చని అన్నారు.

## అమ్మ ఎమ్మెల్యే.. దామరగిద్ద మండల సమస్యలు పట్టవా?

### - ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమైనట్లు ?
### - బిజెపి జిల్లా నాయకులు సింగారం ఆంజనేయులు



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన వందల అబద్ధాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఏడాది కాలం గడుస్తున్న మండల సమస్యలు గాలికి వదిలేశారాని బిజెపి జిల్లా నాయకులు ఆంజనేయులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేట ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే మండలంలోని కానుకుర్తి గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తానని ప్రజలకు మాట ఇచ్చి ఏడది కాలం గడుస్తున్నా హామీ ఏమైందన్నారు అంతేకాదు ఉలిగుండం, అన్న సాగర్,విఠలాపూర్,లోకుర్తి, పిడెంపల్లి,రోడ్లు గెలిచిన వెంట నే వేపిస్త అని హామీ ఇచ్చారు ఏమైందన్నారు? అంతేకాదు విద్యార్థులకు గురుకుల హాస్టల్ స్థానిక మండలంకి తీసుకువస్తానని, బిసి కమిటీ హాల్ నిర్మిస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని ప్రజలను పట్టించుకోకుండా ఉండటాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చొరవచూపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంత సమస్యల పరిష్కారించి అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నమన్నారు లేని పక్షాన ప్రభుత్వంపై ఉద్యమం చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది.

## నారాయణపేటలో పర్యటించిన ముఖ్యమంత్రి కార్యదర్శి



**నారాయణపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యదర్శి కే.మాణిక రాజ్ ఐఏఎస్ శనివారం నారాయణపేటలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా నారాయణపేట మండలంలోని అప్పంపల్లి వద్ద గల నూతన మెడికల్ కళాశాల భవనం వద్ద సీఎం కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, స్థానిక ఆర్డీఓ మధుమోహన్ పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన కలెక్టర్ తో కలిసి మెడికల్ కళాశాలలోని కళాశాల కౌన్సిల్ హాల్, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అసోసియేటెడ్ ప్రొఫెసర్ గదులను పరిశీలించారు. మెడికల్ కళాశాల ఆవరణలోని ఖాళీ స్థలాన్ని కూడా చూశారు. కళాశాలలో ఇంతవరకు వచ్చిన అడ్మిషన్లు, హాస్టల్, విద్యార్థులకు భోజన వసతి ఎక్కడ ఏర్పాటు చేస్తారని అడగడంతో స్పందించిన కలెక్టర్ మెడికల్ విద్యార్థులకు నారాయణపేటలో హాస్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడి నుంచి విద్యార్థులు మెడికల్ కళాశాలకు వచ్చేందుకు బస్సు సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. అయితే మెడికల్ విద్యార్థులు హాస్టల్లోనే అల్పాహారం, రాత్రి భోజనం చేస్తారని, కళాశాలలో కేవలం మధ్యాహ్నం భోజనం మాత్రమే చేస్తారని వైద్యశాఖ అధికారులు సీఎం కార్యదర్శి కి తెలిపారు. కళాశాలలో మిగిలిపోయిన లిఫ్ట్, ఇతర పనులను వెంటనే పూర్తి చేయాలని సీఎం కార్యదర్శి టి ఎస్ ఎం ఐ డి సి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన కలెక్టర్ తో కలిసి నారాయణపేట పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో గల డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాలు వెరిఫికేషన్ సెంటర్ ను తనిఖీ చేశారు. సెంటర్ లో డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాలకు వెళ్లి ధ్రువపత్రాల పరిశీలన ఎలా చేస్తున్నారని, . ధ్రువ పత్రాల పరిశీలనకు ఇంకా ఎంతమంది అభ్యర్థులు రావాల్సి ఉందని అడిగి తెలుసుకున్నారు. ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా చేయాలని సూచించారు. ఆ తర్వాత ఆయన జిల్లా కేంద్రంలోని పైలట్ వార్డు అయిన 15 ను సందర్శించి డిజిటల్ కుటుంబ సర్వే ఎలా చేస్తున్నారని, వార్డులో ఎన్ని నివాసాల సర్వే జరుగుతోందని అడిగారు. మొత్తం 242 నివాసాలకు గాను దాదాపు సర్వే 90 శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ సునీత తెలిపారు. కొత్తగా 60 కుటుంబాల పేర్లను నమోదు చేయడం జరిగిందని, రోడ్డు విస్తరణ లో 24 ఇంటి నంబర్లు డిలీట్ అయ్యాయని, దాదాపు 142 మంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని, 66 మంది చనిపోయారని మున్సిపల్ కమిషనర్ సిఎం కార్యదర్శికి వివరించారు. కొత్త కుటుంబాల నమోదు ఎలా చేస్తున్నారని ఆయన ప్రశ్నించగా గతంలో ఉమ్మడి కుటుంబాలలో ఉన్న వాళు ్ళ ఇప్పుడు కొత్తగా తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు. అయితే ఫార్మాట్ తో ఎలాంటి సమస్య లేదు కదా అని సీఎం కార్యదర్శి ప్రశ్నించగా, ఏమి లేవని సర్వే సిబ్బంది తెలిపారు. చివరగా సిఎం కార్యదర్శి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ ఆన్ లైన్ నమోదు, ఫార్మసీలో ఈ ఔషధి నమోదును పరిశీలించారు. ఆస్పత్రిలో లేని మందులను ఎందుకు బయటికి రాసి పంపించారని అక్కడి సిబ్బందిని ఆయన నిలదీశారు. రోగులు నమోదు చేసుకున్న వివరాలు తర్వాత కూడా అందుబాటులో ఉంటాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, మెడికల్ కళాశాల వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెన్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెన్ సంస్థ ఆధ్వర్యంలో కోలూర్ గ్రామం రైతు వేదికలో గ్రామ ప్రజలకు రైతుల చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సరస్సు పారా లీగల్ వాలంటీర్ హాజమ్మ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కలిగించిందని అన్నారు . ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందగలరని తెలిపారు. ప్రజలందరూ సమానమే పేదవాళ్ళు అన్నారు . ప్రతి ఒక్కరికి లెబర్ కార్డ్ ఉండాలని దానివల్ల తమ కుంటుంబానికి ఎంతో మేలు అని తెలిపారు. తమ సమస్యలను వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఎవరైనా నకిలీ విత్తనాలను స్థానిక ఎరువులను అమ్ముతున్నట్లయితే రైతులు సమచరాన్ని రహస్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. తమకు ఏ సమస్య వచ్చినా 150o టోల్ నెంబర్ కు కాల్ చేస్తే కోర్టు ఆ సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ నారాయణ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నందిని మాజీ సర్పంచ్ సమృదిన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటింటి డిజిటల్ సర్వే



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిజిటల్ కార్డుల తీసుకొస్తుంది రేషన్ కార్డుల స్థానంలో డిజిటల్ కార్డుల సర్వే కోసం ప్రతినియోజకవర్గంలో ఒక గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఇంటింటి డిజిటల్ సర్వే అధికారులతో కొనసాగించింది. దేవరకద్ర నియోజకవర్గంలో మండలంలోని సీతారాంపేట గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసుకొని వివిధ శాఖల అధికారులు గ్రామంలో మూడు రోజులపాటు ఇంటింటి డిజిటల్ సర్వేను జరిపింది. ప్రతి ఇంటికి వెళ్లి వారి స్థితిగతులను నమోదు చేసుకున్నట్లు దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు, సీసీ కుంట ఎంపీ ఓ అనిల్ కుమార్, ఏపిఎం విష్ణు చారి, ఆర్ఐ శశికిరణ్ లు తెలిపారు.గ్రామంలో 157 ఇండ్లను డిజిటల్ సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు.డిజిటల్ సర్వే ను పకడ్బందీగా, పారదర్శకంగా జరపాలని ఉన్నత స్థాయి అధికారులు ఆదేశం మేరకు డిజిటల్ సర్వేను జరిపినట్లు అధికారులు తెలిపారు.శనివారంతో గ్రామంలో ఇంటింటి డిజిటల్ సర్వే ముగిసిందని తెలిపారు.

## ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### - పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇచ్చిన వారికి కష్టపడి పని చేయాలని, ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ అన్నారు, మహారాష్ట్ర, యావత్ మాల్ జిల్లా, డిగ్రీస్ నియోజవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ అధిష్టానం బాలాజీ సింగ్ ను నియమించడం జరిగింది, శనివారం డిగ్రీస్ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో బాలాజీ సింగ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కష్టపడ్డా వ్యక్తులను గుర్తిస్తుందన్నారు, కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రాహుల్ మాణిక్ రావు ఠాక్రే, బాణావత్ శంకర్ నాయక్, రామస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారని బాలాజీసింగ్ తెలిపారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757